## జేపీ దర్గాలో గుసూల్-ఏ-షరీఫ్



జేపీ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

కొత్తూరు, జనవరి 15 : ప్రసిద్ధ జహంగీర్ పీర్ దర్గాలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం గుసూల్-ఏ-షరీఫ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా బాబాల సమాధులను పాలతో శుభ్రం చేశారు. అనంతరం చాదర్‌ను సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ ఈట గణేశ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీనివాస్‌గౌడ్, సత్యనారాయణ, మాజీ సర్పంచ్‌లు మిట్టు నాయక్, అజయ్‌నాయక్, బీఆర్ఎస్ మాజీ మండలాధ్యక్షుడు యాదగిరి, శివచారి, ఇంద్రసేనారెడ్డి, గోపాల్ నాయక్, సల్ల యాదగిరి, శంకర్, గోపీ నాయక్, రామ్ నాయక్, జంగయ్యయాదవ్, నవాజ్, ముస్లింలు పాల్గొన్నారు.

## రైతులను మోసం చేసిన ప్రజా ప్రభుత్వం



మొయినాబాద్: సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

మొయినాబాద్, జనవరి 15 : రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ మేరకు పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయకుండా రైతులను మోసం చేసిందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కొంపల్లి అనంతరెడ్డి, సీనియర్ నాయకుడు కొత్త నర్సింహారెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఎన్నికలకు ముందు ఆరు గ్యారెంటీల పేరుతో ఓట్లు దండుకుని అధికారంలోకి వచ్చాక అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని చెప్పారు. శుక్రవారం ఉదయం 11 గంటలకు షాబాద్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేపట్టే రైతు దీక్షకు నాయకులు, కార్యకర్తలు, రైతులు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్లు వెంకట్‌రెడ్డి, ఎంఏ రవూఫ్, పీఏసీఎస్ మాజీ డైరెక్టర్ చిడిగిద్ద కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి నర్సింహాగౌడ్, మాజీ ఎంపీటీసీ మోర శ్రీనివాస్, మాజీ సర్పంచ్ మహేందర్‌రెడ్డి, పాషా, ఖయ్యూం, అమీర్, షరీఫ్, అంజత్, ఆసీఫ్, తదితరులు పాల్గొన్నారు.

### ధర్నాను విజయవంతం చేయాలి

**చేవెళ్ల రూరల్ :** షాబాద్‌లో ఈ నెల 17న నిర్వహిస్తున్న రైతు మహా ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ శంకర్‌పల్లి మండలాధ్యక్షుడు గండిచెర్ల గోవర్ధన్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన శంకర్‌పల్లిలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ హాజరవుతున్నారని అన్నారు. పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, రైతులు అధిక సంఖ్యలో హాజరై కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలను ఎండగట్టాలన్నారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ శశిధర్ రెడ్డి, సీనియర్ అడ్వకేట్ పట్లోళ్ల ఉపేందర్ రెడ్డి, మహరాజ్ పేట్ మాజీ సర్పంచ్ దోసాడ నర్సింహారెడ్డి, ఎర్వగూడ మాజీ సర్పంచ్ శ్రీకాంత్, సీనియర్ నాయకుడు మహేందర్ రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, అశోక్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

### అధిక సంఖ్యలో హాజరవ్వాలి

**చేవెళ్ల రూరల్ :** ఈ నెల 17న షాబాద్‌లో నిర్వహిస్తున్న రైతు మహా ధర్నాకు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు అధిక సంఖ్యలో హాజరు కావాలని పార్టీ చేవెళ్ల మండలాధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రేవంత్ సర్కార్ నిరంకుశ పాలన, రైతు వ్యతిరేక చర్యలకు నిరసనగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి కేటీఆర్ హాజరవుతున్నారని, ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు.



చేవెళ్ల రూరల్ : మాట్లాడుతున్న బీఆర్ఎస్ శంకర్‌పల్లి మండలాధ్యక్షుడు గండిచెర్ల గోవర్ధన్‌రెడ్డి

## ఊరూరా సంక్రాంతి



ఇబ్రహీంపట్నంరూరల్ : గాలిపటాలు ఎగురవేస్తున్న యువత...



నందిగామ : జంగోనిగూడలో ముగ్గులు వేస్తున్న మహిళలు, చిన్నారులు



కడ్తాల్ : కడ్తాల్‌లో పతంగులు ఎగురవేస్తూ కేరింతలు కొడుతున్న యువకులు

- పల్లెల్లో పండుగ వాతావరణం
- ఇండ్ల ముందు రంగు రంగుల ముగ్గులు
- గాలిపటాలను ఎగురవేసిన యువత

జిల్లాలో సంక్రాంతి సంబరాలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఇండ్ల ముందు రంగురంగుల ముగ్గులు వేసి గొబ్బెమ్మలతో అలంకరించారు. గ్రామాల్లో గంగిరెద్దుల విన్యాసాలు అలరించాయి. చిన్నారులు, యువకులు గాలిపటాలను ఎగురవేసి ఆనందంగా గడిపారు. సంక్రాంతిని పురస్కరించుకుని మంగళవారం యువజన సంఘాల ఆధ్వర్యంలో ఆయా గ్రామాల్లో ముగ్గుల పోటీలు, క్రికెట్, వాలీబాల్, కబడ్డీ తదితర పోటీలను నిర్వహించారు. ప్రతిభ కనబర్చిన విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. సంక్రాంతి సందర్భంగా ప్రజలంతా అధికసంఖ్యలో గ్రామాలకు చేరుకోవడంతో పండుగ వాతావరణం నెలకొంది. పలువురు ఇండ్లల్లో పాల పొంగలిని నిర్వహించారు. పిండి వంటకాలను తయారు చేసి ఇష్ట దైవాలకు నైవేద్యంగా సమర్పించి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. పలువురు భక్తులు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి ఇంట్లో బంధువులు, ఆడపడుచులు, అల్లుండ్లతో పండుగ సందడి నెలకొంది. చిన్న, పెద్ద తేడా లేకుండా గాలిపటాలు ఎగురవేస్తూ సంతోషంగా గడిపారు.

\- న్యూస్ నెట్‌వర్క్, రంగారెడ్డి జిల్లా, జనవరి 15



ఆమనగల్లు : సంకటోనిపల్లిలో ఇంటిముందు రంగవల్లి వేస్తున్న బీఆర్ఎస్ కౌన్సిలర్ కమఠం రాధమ్మ



షాద్‌నగర్‌టౌన్ : ఇంటి ముందు ముగ్గు వేస్తున్న మహిళ, చిన్నారులు




కడ్తాల్ : కడ్తాల్‌లో ఇంటి ముందు ముగ్గు వేస్తున్న మహిళలు, చిన్నారులు



షాబాద్: సంకెపల్లిగూడలో కుటుంబసభ్యులతో కలిసి పతంగులు ఎగురవేస్తున్న తెలంగాణ ఉద్యమకారుడు కుమ్మరి దర్శన్

## మహిళలు ఆర్థికంగా ఎదగాలి




విజేతలకు బహుమతులను అందజేస్తున్న మాజీ ఎంపీపీ సుకన్య

యాచారం, జనవరి 15: మహిళలు ఆర్థికంగా ఎదగాలని మాజీ ఎంపీపీ కొప్పు సుకన్య అన్నారు. మండల పరిధిలోని నజ్దిక్‌సింగారంలో చైతన్య యూత్ క్లబ్ అధ్యక్షుడు వన్నవాడ రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. గ్రామానికి చెందిన మహిళలు, యువతులు, విద్యార్థినులు పాల్గొని ముగ్గులు వేశారు. ముగ్గులను పరిశీలించి ఉత్తమ ముగ్గులు వేసిన విజేతలకు మాజీ ఎంపీపీ బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహిళలు ప్రతి రంగంలో రాణించాలన్నారు. ముగ్గుల పోటీల నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో యూత్ క్లబ్ సభ్యులు బాల్‌రెడ్డి, శ్రీనివాసచారి, లక్ష్మారెడ్డి, సాయిరెడ్డి, రాఘవేందర్‌రెడ్డి, శివారెడ్డి, చంద్రకాంత్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, రాంరెడ్డి తదితరులున్నారు.

## భక్తిశ్రద్ధలతో నల్ల పోచమ్మ బోనాలు



బోనాలతో వెళ్తున్న మహిళలు.. పోతురాజుల విన్యాసాలు

చేవెళ్లటౌన్, జనవరి 15 : సంక్రాంతి సందర్భంగా బుధవారం చేవెళ్లలో నల్లపోచమ్మ, రేణుక ఎల్లమ్మ బోనాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు ఊరేగింపుగా ఆలయానికి వెళ్లి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి అమ్మవారికి బోనాలను సమర్పించారు. బోనాల ఊరేగింపు ముందు పోతురాజుల విన్యాసాలు, డోలు, డప్పు దరువులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ బోనాల ఉత్సవాల్లో మాజీ చేవెళ్ల జడ్పీటీసీ మర్పల్లి కృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు నత్తి కృష్ణారెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## 19న వాహనాల బహిరంగ వేలం

తుర్కయాంజాల్, జనవరి 15 : ఇబ్రహీంపట్నం ఆర్టీఏ పరిధిలో పన్నులు చెల్లించకుండా, ఇతర కారణాలతో సీజ్ చేసిన వాహనాలను ఈ నెల 19న బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు ఇబ్రహీంపట్నం ఆర్టీవో సుభాష్ చంద్రారెడ్డి తెలిపారు. మన్నెగూడలోని ఇబ్రహీంపట్నం ఆర్టీఏ కార్యాలయంలో ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు వేలం నిర్వహించనున్నట్లు తెలిపారు. వేలంలో పాల్గొనే అభ్యర్థులు రూ.500 దరఖాస్తు రుసుం, డిపాజిట్ రూ.2వేలు చెల్లించి బహిరంగ వేలంలో పాల్గొనాలని తెలిపారు. సీజ్ చేసిన వాహనాల యజమానులు బకాయిలు చెల్లించి తమ వాహనాన్ని స్వాధీనం చేసుకోవాలనుకున్న వారు ఈ నెల 18లోపు ఆర్టీఏ కార్యాలయంలో సంప్రదించాలన్నారు. వేలంలో వేసే వాహనాల నంబర్లు, వివరాలు ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్ సైట్‌లో అందుబాటులో ఉంచామన్నారు.

## అదుపు తప్పి ఆటో బోల్తా.. డ్రైవర్ మృతి

మొయినాబాద్, జనవరి 15 : ప్రమాదవశాత్తు ఆటో బోల్తా పడడంతో డ్రైవర్ మృతి చెందాడు. ఈ ఘటన మొయినాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు, గ్రామస్తులు తెలిపిన వివరాలు.. సురంగల్‌కు చెందిన మర్ల ప్రవీణ్‌కుమార్ అలియాస్ పెంటయ్య (41) ఆటో డ్రైవర్‌గా పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. బుధవారం మొయినాబాద్ నుంచి సురంగల్‌కు వస్తుండగా ప్రమాదవశాత్తు ఆటో అదుపు తప్పి బోల్తా పడింది. ఈ క్రమంలో ఆటో పెంటయ్యపై పడింది. తీవ్ర గాయాలు కావడంతో కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చి నగరంలోని ప్రైవేటు దవాఖానకు తరలించారు. అప్పటికే మృతి చెందాడని వైద్యులు తెలిపారు. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. మృతుడికి భార్య లావణ్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

### సర్వే ప్రారంభం

ఆమనగల్లు, జనవరి 15 : మండల పరిధిలో రైతు భరోసా పథకానికి సంబంధించి సర్వే ప్రారంభించామని తహసీల్దార్ లలిత ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం రాంనుంతలలో రోడ్లు, గుట్టలు, సాగుకు పనికి రాని భూములు, లేఅవుట్లను గుర్తించడానికి సర్వే నిర్వహించామన్నారు.

## యువత క్రీడల్లో రాణించాలి



వాలీబాల్ టోర్నమెంట్ పోటీలు ప్రారంభిస్తున్న మాజీ వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్ తదితరులు



షాద్‌నగర్‌రూరల్ : క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున యువ నాయకుడు రవీందర్‌యాదవ్

చేవెళ్ల రూరల్, జనవరి 15 : యువత క్రీడల్లో రాణించి జిల్లాకు రాష్ట్ర స్థాయిలో మంచి పేరు తీసుకురావాలని చేవెళ్ల మాజీ వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్ అన్నారు. బుధవారం చేవెళ్ల మండల పరిధి ఊరెళ్ల గ్రామంలో కర్నె శ్రీశైలం జ్ఞాపకార్థం మాజీ వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్ ఆధ్వర్యంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మొత్తం 34 టీంలు పోటీలో పాల్గొంటున్నాయని, మొదటి బహుమతి రూ.25 వేలు, రెండో బహుమతి రూ.15 వేలు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల సీఐ భూపాల్ శ్రీధర్, సీనియర్ నాయకులు మర్పల్లి కృష్ణారెడ్డి, యువ నాయకుడు డాక్టర్ వైభవ్ రెడ్డి, మాజీ సర్పంచ్‌లు జహంగీర్, సులోచనాఅంజన్‌గౌడ్, వెంకటేశం గుప్తా, ఊరెళ్ల మాజీ వార్డు సభ్యుడు కర్నె వీరేశం, ప్రభుత్వ తెలుగు ఉపాధ్యాయుడు పరమేశ్వర్, స్థానిక నేతలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

### మొదల్లగూడలో..


**నందిగామ :** యువత క్రీడల్లో రాణించాలని ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి అన్నారు. నందిగామ మండల పరిధిలోని మొదల్లగూడలో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించారు. గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న క్రీడా పోటీల్లో పాల్గొనే యువత ప్రతిభ కనబర్చి జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలన్నారు. గెలుపోటములను సమానంగా స్వీకరించాలని సూచించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రవీందర్, అబ్బాస్, శీను, శ్రీరామ్, రామచంద్రయ్య, రమేశ్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

### గంట్లవెల్లిలో..

**షాద్‌నగర్‌రూరల్ :** యువత క్రీడల్లో సత్తా చాటాలని బీఆర్ఎస్ యువ నాయకుడు రవీందర్‌యాదవ్ అన్నారు. ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని గంట్లవెల్లిలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్‌ను బుధవారం అయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. యువత చదువుతో పాటు క్రీడాల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్ ఉంటుదన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు లక్ష్మణ్‌నాయక్, నాయకులు వీరేశం గుప్తా, వెంకట్‌రెడ్డి, రంగయ్యగౌడ్, భాస్కర్, రామకృష్ణ, నర్సింహులు, కిరణ్‌కుమార్‌గౌడ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

### పెద్దవేడులో..

షాబాద్ : క్రీడలు శారీరధారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసానికి ఎంతగానో దోహదపడుతాయని షాబాద్ సహకార సంఘం డైరెక్టర్ చక్కటి దేవేందర్‌రెడ్డి అన్నారు. షాబాద్ మండల పరిధిలోని పెద్దవేడు గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా గత మూడు రోజులుగా నిర్వహించిన పెద్దవేడు ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ బుధవారం ముగిసింది. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల్లోని యువకులు క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో అక్షర టాలెంట్ స్కూల్ నిర్వాహకులు, గ్రామస్తులు బండ ఆశోక్‌గౌడ్, చక్కటి భూపాల్‌రెడ్డి, శేఖర్‌గౌడ్, నవీన్‌గౌడ్ తదితరులున్నారు.



షాబాద్ : పెద్దవేడులో క్రీడాపోటీల్లో విజేతలకు బహుమతులు అందజేస్తున్న సహకార సంఘం డైరెక్టర్ చక్కటి దేవేందర్‌రెడ్డి

## లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలి



మొయినాబాద్ : సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ గౌతంకుమార్

మొయినాబాద్, జనవరి 15 : ప్రభుత్వ పథకాలకు సంబంధించి లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండాలని తహసీల్దార్ గౌతంకుమార్, ఎంపీడీవో సంధ్య అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో వ్యవసాయ, రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ, ఇతర శాఖ, గ్రామ పంచాయతీ కార్యదర్శులతో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పథకాలకు లబ్ధిదారుల ఎంపికపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు సలహాలు, సూచనలు ఇచ్చారు. సమావేశంలో మండల వ్యవసాయ అధికారి అనురాధ, డిప్యూటీ తహసీల్దార్ వినోద్, ఆర్ఐ సుర్జిత్‌రెడ్డి, ఏఈవోలు కుమార్, సునీల్, కార్యదర్శులు పాల్గొన్నారు.

### పకడ్బందీగా చేపట్టాలి

**షాబాద్ :** ప్రభుత్వ పథకాలకు సంబంధించి వెరిఫికేషన్‌ను పకడ్బందీగా చేపట్టాలని షాబాద్ ఎంపీడీవో అపర్ణ అన్నారు. బుధవారం షాబాద్ మండల పరిషత్తు కార్యాలయం సమావేశ మందిరంలో రైతుభరోసా, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్‌కార్డులకు సంబంధించిన వెరిఫికేషన్ ప్రక్రియ, గ్రామసభల నిర్వహణపై గ్రామాల ప్రత్యేకాధికారులు, పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో ఈ నెల 16 నుంచి ప్రభుత్వ పథకాలపై వెరిఫికేషన్ ప్రక్రియ ఉంటుందని, అందుకుగాను రైతు భరోసాతో పాటు మిగిలిన పథకాలకు సంబంధించి గ్రామాల వారీగా వ్యవసాయ శాఖ ఏఈవోలు, పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయశాఖ అధికారి వెంకటేశం, ఎంపీఓ శ్రీనివాస్, డిప్యూటీ తహసీల్దార్ మధు, పంచాయతీ కార్యదర్శులు, ఏఈఓలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### రేషన్ కార్డుల సర్వే..

**కొత్తూరు :** ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల కోసం సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని కొత్తూరు మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్య అన్నారు. కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలో ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల అర్హుల ఎంపిక కోసం నిర్వహించే సర్వేపై కొత్తూరు మున్సిపాలిటీలో చైర్‌పర్సన్ ఆధ్వర్యంలో అధికారులకు బుధవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అబ్ధిదారుల ఎంపికలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను అధికారులకు వివరించారు. సర్వేలో పేదలకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. అలాగే అర్హుల జాబితాను రూపొందించి కంప్యూటరీకణ చేయాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బాలాజీ, కౌన్సిలర్ సోమ్లా నాయక్, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

### అర్హులకు అందేలా ..

**చేవెళ్ల రూరల్ :** ఈ నెల 26 నుంచి జరగనున్న ఇందిరమ్మ ఇండ్ల అర్హుల ఎంపికను పారదర్శకంగా చేపట్టాలని శంకర్‌పల్లి ఎంపీడీవో వెంకయ్య అన్నారు. బుధవారం శంకర్‌పల్లి ఎంపీడీవో కార్యాలయంలో వెంకయ్యగౌడ్ వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికను అధికారులు పకడ్బందీగా చేపట్టాలని, నిజమైన అర్హులకు అందేలా చూడాలని సూచించారు. సమావేశంలో మండల ప్రత్యేక అధికారి, తహసీల్దార్ సురేందర్, ఏవో చైతన్య, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

### పురపాలక సంఘం కార్యాలయంలో..

**చేవెళ్ల రూరల్ :** శంకర్‌పల్లి మున్సిపల్ పరిధి పురపాలక సంఘం కార్యాలయంలో బుధవారం చైర్‌పర్సన్ సాత విజయలక్ష్మి, కమిషనర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. సమగ్ర కుల గణన సర్వే ఆధారంగా రేషన్ కార్డు లేని వారి జాబితాలను క్షుణ్ణంగా పరిశీలించి అర్హులందరికీ అందేలే చర్యలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరూ అంకితభావంతో పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్, వార్డు కౌన్సిలర్లు, మున్సిపల్ మేనేజర్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తి ఆత్మహత్య

కడ్తాల్, జనవరి 15 : ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన మంగళవారం రాత్రి కడ్తాల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. సీఐ శివప్రసాద్ తెలిపిన వివరాలు.. కడ్తాల్‌కు చెందిన సిద్ధిగారి శివశంకర్ (28) నాగర్‌కర్నూల్ జిల్లా ఊర్కొండ మండలంలోని జకినాలపల్లికి చెందిన మౌనికతో గతేడాది వివాహం జరిగింది. కొంత కాలంగా వీరి మధ్య గొడవలు జరుగుతున్నాయి. మౌనిక ఫోన్‌లో ఎవరితోనో మాట్లాడుతుందనే అనుమానంతో శివశంకర్ భార్యతో గొడవ పడేవాడు. మనస్తాపానికి గురై మంగళవారం రాత్రి ఎవరూ లేని సమయంలో ఇంట్లోను ఉరేసుకొన్నాడు. గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ఆత్మహత్యకు సంబంధించిన వివరాలను సేకరించారు. మృతుడి తల్లి రాములమ్మ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

**నాయకుల పరామర్శ :** శివశంకర్ ఆత్మహత్య చేసుకున్న విషయాన్ని తెలుసుకున్న స్థానిక నాయకులు బుధవారం ఉదయం ఘటనా స్థలానికి చేరుకున్నారు. మాజీ సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5 వేలు ఆర్థిక సాయాన్ని అందజేశారు. పరామర్శించిన వారిలో బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు రామకృష్ణ, రైతుబంధు మాజీ అధ్యక్షుడు నర్సింహా, నాయకులు రామంచంద్రయ్య, కృష్ణ, జంగయ్య, మహేశ్ తదితరులు ఉన్నారు.

## కృష్ణకు సేవా రత్న అవార్డు

పెద్దఅంబర్‌పేట, జనవరి 15: భారత్ వికాస్ పరిషత్ తెలంగాణ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని వివిధ రంగాల్లో విశేష సేవలు అందించిన వారికి హైదరాబాద్‌లో సేవా రత్న అవార్డులు అందజేశారు. ఇందులో భాగంగా మున్సిపాలిటీ పరిధి తారామతిపేటకు చెందిన సమాజ సేవకుడు, సేవ్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు మూల కృష్ణగౌడ్‌కు సేవా రత్న అవార్డు అందించారు. పరిషత్ ప్రెసిడెంట్ సతీశ్‌గౌడ్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు.




అవార్డు అందుకుంటున్న మూల కృష్ణగౌడ్



రిలే నిరాహార దీక్ష చేస్తున్న భూ బాధితులు

## ఐదో రోజుకు చేరిన రిలే దీక్షలు

చేవెళ్ల రూరల్, జనవరి 15 : శంకర్‌పల్లి మండల పరిధిలోని కొండకల్, వెలిమెల శివారులోని లంబాడ గిరిజనులు తమ 80 ఎకరాల బిలాదాకాల భూముల ఆక్రమణలపై చేపట్టిన రిలే నిరాహార దీక్షలు ఐదో రోజుకు చేరాయి. బుధవారం దీక్షలో పాల్గొన్న భూ బాధితులు మాట్లాడుతూ.. అపర్ణ, గ్రీన్‌మార్క్ రియల్ ఎస్టేట్ కంపెనీల వారు తమకు సంబంధించిన 80 ఎకరాల బిలాదాకాల భూములను తమ వద్ద నుంచి అన్యాయంగా లాక్కున్నారని, అధికారులు వాళ్లకు వంత పాడుతున్నారని వాపోయారు. ఎవరు ఎన్ని చేసినా భూములు మాకు వచ్చేంత వరకు న్యాయ పోరాటం ఆపమన్నారు. కార్యక్రమంలో పి.లక్ష్మణ్, రవి, శంకర్, బాబు, లక్ష్మణ్, చందర్, రెడ్డి,, గోపి, సోనిబాయి, తులసి, గోమా, మున్న, శంకరమ్మ, మాణెమ్మ, పి.కవిత, కొండకల్ మాజీ వార్డు సభ్యుడు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మత్రివాగు రాజు, తండా వాసులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



మృతుడి భార్య యాదమ్మకు ఆర్థికసాయం అందజేస్తున్న గ్రామ సీనియర్ నాయకుడు ఎగిరిశెట్టి సత్యం

ఆమనగల్లు, జనవరి 15 : మండల పరిధిలోని శెట్టిపల్లికి తెల్గమల్ల బుచ్చయ్య ఆనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న గ్రామ సీనియర్ నాయకుడు ఎగిరిశెట్టి సత్యం మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం మృతుడి భార్య యాదమ్మకు రూ.5వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు.

## క్రీడాకారులకు దుస్తుల పంపిణీ



దుస్తులు అందజేస్తున్న శివ ప్రసాద్

మాడ్గుల, జనవరి 14 : మండల పరిధిలోని ఆర్కపల్లిలో సంక్రాంతిని పురస్కరించుకొని క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా క్రికెట్ క్రీడాకారులకు గ్రామానికి చెందిన ఏర్పుల శివప్రసాద్ క్రీడా దుస్తులు అందజేశారు. కార్యక్రమంలోని నాగరాజు, సైదులు, చింటు, వెంకటేశ్, మహేశ్, శివకుమార్, రాజు, రియాజ్, తదితరులు పాల్గొన్నారు.